క్లుప్తంగా

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు లక్ష్మీదుర్గ ఎంపిక



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన లక్ష్మీదుర్గ

పెదపూడి: రాష్ట్రస్థాయి జూనియర్ అండర్ 20 కబడ్డీ బాలికల విభాగంలో నిర్వహించే పోటీలకు విద్యార్థిని జీలం లక్ష్మీదుర్గ ఎంపికైందని పెదపూడి గాంధీ మెమోరియల్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కె.సత్యనారాయణ తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ కాకినాడలో నిర్వహించిన జూనియర్ అండర్ 20 బాలికల విభాగం ఎంపికలో లక్ష్మీదుర్గ ఉత్తమ ప్రతిభతో ఎంపికైందన్నారు. ఈనెల 24 నుంచి 27 వరకు విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో లక్ష్మీదుర్గ పాల్గొంటుందన్నారు. ఆమెను సత్యనారాయణ, పీడీ బి.మురళీకుమార్, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ నిర్వహిస్తాం

పెదపూడి: పైన గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్)లో ఎరువుల నిధులు దుర్వినియోగమయ్యాయని వచ్చిన ఆరోపణలపై విచారణ నిర్వహించిన అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ తిబిరిశెట్టి ఆదినారాయణ తెలిపారు. ఆయన శనివారం పీఏసీఎస్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ తమ పీఏసీఎస్‌లో ఎరువుల విక్రయం నిధుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ ఆరోపణలు వచ్చాయన్నారు. 2024–2025లో వ్యవసాయ అధికారుల ద్వారా విక్రయించిన ఎరువులు అంతా రైతులకు వేలిముద్ర నమోదు ద్వారా సరఫరా చేశారన్నారు. పరపతి సంఘానికి ఎరువుల నిధులు జమ అంశాన్ని ఆడిటర్‌ని వివరణ అడిగి వివరాలు తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు,

వరి పొలాల్లో ముమ్మరంగా కలుపుతీత

కోరుకొండ: మెట్టప్రాంతమైన కోరుకొండ మండలం వరి పొలాల్లో కలుపుతీతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మండలంలో 5,219 హెక్టార్లలో వరి సాగు చేస్తున్నారు. చేలల్లో కలుపు మొక్కలు పెరగడంతో వాటిని తొలగించే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. మండలంలో ఎంటీయూ 1318, బీపీటీ 5204, స్వర్ణ 7029, ఎంటీయూ 1064 రకాలను రైతులు సాగు చేస్తున్నారు. వరి పొలాల్లో మొక్క కాండం బలపడటంకోసం రైతన్నలు కలుపుతీత పనులు మొదలుపెట్టారు. కలుపు మొక్కలను తొలగించడంతో వరి పైరుకు సూక్ష్మపోషకాలు సక్రమంగా అంది పంట ఏపుగా పెరుగుతుంది.

జాతీయ లోక్ అదాలత్‌లో 403 కేసుల పరిష్కారం

అనపర్తి : మధ్యవర్తిత్వంతో కేసులు త్వరితగతిన పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌లు దోహదం చేస్తాయని అనపర్తి ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి రెడ్డి ప్రసన్న అన్నారు. శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో 403 కేసులు పరిష్కరించినట్టు తెలిపారు. రూ.20,13,770 కక్షిదారులకు అందించినట్టు ఆమె తెలిపారు. లోక్ అదాలత్ సభ్యులుగా గంగాధర్ వ్యవహరించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

పెదపూడి: సంపర గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారికి శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పండితులు ఖండవిల్లి హనుమంతాచార్యులు ఆధ్వర్యంలో స్వామి అమ్మవారికి పంచామృతాభిషేకం పూజలు చేశారు. తులసిదళాలతో విశేష, అమ్మవారికి కుంకుమ పూజ చేశారు.

బిక్కవోలు: బలభద్రపురంలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. ముందుగా భక్తులు వరహస్వామి దర్శనం అనంతరం ఆలయానికి గోవింద నామస్మరణతో చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు అన్నసమారధన ఏర్పాటు చేసినట్లు ఆలయం కమిటీ సభ్యుడు నల్లమిల్లి రామచంద్రారెడ్డి (రాము) తెలిపారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

అనపర్తి : విద్యార్థులు దేశ భవిష్యత్తుకు అవసరమైన ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలని, తద్వారా ఉజ్వలమైన భవిష్యత్తుకు ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని జీబీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్‌పీ అబ్బాయిరెడ్డి అన్నారు. శనివారం కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీబీఆర్ జూనియర్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ జి జగన్నాథరెడ్డి, ఉమా వెంకటరెడ్డి, డిగ్రీ కళాశాల డైరెక్టర్లు డీవీఆర్‌పి పాపిరెడ్డి, కే హరినాథరెడ్డి తదితరులు హాజరయ్యారు. ముందుగా కళాశాల వ్యవస్థాపకుడు గొలుగూరి బాపిరాజు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీఆర్‌ఎల్ స్వామి, జి హరిప్రసాద్, పీడీ ఎంవీవీ రామారెడ్డి పాల్గొన్నారు.

పంటలకు మూషికాల బెడద

- దుబ్బు కట్టే దశలో వరి పైరు
- పాడవుతున్న వరి, ఉద్యాన పంటలు
- ఆందోళనలో అన్నదాతలు
- సామూహిక నివారణ చర్యలు చేపట్టాలంటున్న అధికారులు



ఏపుగా పెరిగిన వరి పంట (ఫైల్)

సీతానగరం: వరి పంటకు, ఉద్యాన పంటలకు మూషికాల బెడద వెంటాడుతోంది. ముఖ్యంగా దుబ్బు కట్టే దశలో ఉన్న వరి పైరును మూషికాలు నాశనం చేస్తున్నాయి. అందినకాడికి దుబ్బులను కొరికేస్తున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో వరి ఆకుమడుల దశ నుంచి ఎలుకల బెడద రైతులకు తప్పడం లేదు. రైతులు పంట వేసిన సమయం నుంచి ధాన్యాన్ని ఇంటికి తెచ్చే వరకూ ఎలుకలు పంటలపై దాడి చేస్తూనే ఉంటాయి. ధాన్యం నిల్వ చేసినా వాటి బెడద తప్పడం లేదు. మూషికాలను అరికట్టాలంటే రైతులంతా సామూహిక ఎలుకల నిర్మూలన చర్యలు ఒకేసారి చేపట్టాల్సి ఉందని వ్యవసాయశాఖాధికారులు అంటున్నారు.

నియోజకవర్గంలో 52 వేల ఎకరాల్లో పంటలు

నియోజకవర్గంలో 52 వేల ఎకరాల వరి పంట, ఉద్యాన పంటలకు ఎలుకల బెడద తప్పడం లేదు. సీతానగరం మండలంలో 14 వేల ఎకరాలు వరి, 4 వేల ఎకరాలు ఉద్యాన పంటలు, కోరుకొండ మండలలో వరి 15 వేల ఎకరాలు, రాజానగరం మండలంలో వరి 12 వేల ఎకరాలు, ఉద్యాన పంటలు 10 వేల ఎకరాలు సాగు చేస్తున్నారు. ఇందులో సుమారు 40 వేల ఎకరాలు వరి సాగు చేస్తున్నారు. వరి పంటలు పలు దశల్లో ఉంది. కొన్ని ప్రాంతాల్లో పంట దుబ్బు చేసి పిలుకలు వేసే దశలో, మోటార్ల ఆధారంగా ముందుగా వేసిన వరి పంట పొట్ట దశ దాటి పిలకలు వేసే దశలో ఉన్నాయి. ఈ సమయంలో వరి పైరుపై ఎలుకల బెడద ఎక్కువగా ఉంటుంది. ఎలుకలు నీటి మట్టానికి 6 సెంటీమీటర్లు మించిన ఎత్తులో వరి పిలకలను కొరికి వేస్తున్నాయి. చిరు దశలో ఎలుకలు కలిగించే నష్టం ఎక్కువగా ఉంటుంది. దీనితో పొలంలో ఖాళీలు ఏర్పడి పంట ఎండిపోయినట్లు కనిపిస్తోంది. దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది.

మూషిక దాడిని ఆదిలోనే గుర్తించాలి

ఎలుకల వలన ఎకరానికి 14 బస్తాల వరకూ ధాన్యాన్ని రైతులు నష్టపోయే అవకాశం ఉంది. మూషికాల నివారణే లక్ష్యంగా రైతులు సామూహిక నిర్మూలన కార్యక్రమం చేపట్టాల్సి ఉంది. వరి పైరుపై మూషిక దాడిని ఆదిలోనే గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి. ఎలుకలు సంచరించే పొలం గట్లపై బొరియలు ఉంటాయి. పొలంలో కొరికి వేసిన వరి పిలకలు, దుబ్బులు పడి ఉంటాయి. పొలంలోని బురదలో ఎలుకల పాదముద్రలు కనిపిస్తాయి. ఎలుకల విసర్జితాల ద్వారా వాటి ఉనికిని గుర్తించవచ్చు.

నివారణ చర్యలు

రైతులు తమ పొలం గట్లపై కలుపు, మొక్కలను తొలగించాలి. గట్టలను శుభ్రం చేయాలి. రసాయన మందుల ద్వారా ఎలుకలను నివారించడం సాధ్యమవుతుంది. రైతు భరోసా కేంద్రాల ద్వారా బ్రొమోడయోలోన్ మందుతో తయారు చేసిన ఎరను రైతులకు ఉచితంగా సరఫరా చేస్తున్నారు.



లేత వరి కంకులను కొరికేస్తున్న ఎలుక

రైతులు సామూహిక ఎలుకల నిర్మూలన చేపట్టాల్సి ఉంటుంది. 480 గ్రాముల నూకలు, 10 గ్రాముల బ్రొమోడయోలిన్ మందు, 10 గ్రాముల నూనెలతో 500 గ్రాముల మందు 50 ఎలుకల బొరియలకు సరిపోతుంది. మొదటి రోజు ఎలుకల బొరియలను మట్టితో కప్పివేయాలి. రెండవ రోజు తెరుచుకున్న బొరియల్లో 10 గ్రాముల చొప్పున కట్టిన మందు పొట్లాలను ఒకటి చొప్పున వేయాలి. ఈ విధానాన్ని రైతులు సామూహికంగా ఒకే సారి చేపట్టాల్సి ఉంటుంది. దీని ద్వారా ఎలుకలను నిర్మూలించవచ్చు.

నియోజకవర్గానికి 197 కిలోల బ్రొమోడయోలిన్

సీతానగరం మండలానికి 62 కిలోలు, కోరుకొండ మండలానికి 65 కిలోలు, రాజానగరం మండలానికి 70 కిలోలు బ్రొమోడయోలిన్ మందు ఎలుకల నివారణకు సిద్ధం చేశారు. హెక్టారుకు 10 గ్రాముల బ్రొమోడయోలిన్ మందును ఎలుకల నివారణకు ఉపయోగిస్తారు. సీతానగరం మండలంలో సుమారు 5,200 మంది రైతులు ఎలుకల నివారణకు మందును అందుకోనున్నారు.

ఎలుకల నిర్మూలన అత్యవసరం



ఆరు ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాను. వరి పైరు కంకుల దశలో ఉంది. ఈ సమయంలో ఎలుకల నిర్మూలన అత్యవసరం. ఎలుకలు అందినకాడిని వరి దుబ్బులను కొరికేస్తున్నాయి. వ్యవసాయశాఖాధికారులు మందులు ఇస్తామన్నారు. రైతులు అందరు ఒకేసారి మందులను పెట్టాలని సూచించారు.

– మద్దశెట్టి గాంధీ, కౌలు రైతు, వంగలపూడి

62 కిలోల మందు పంపిణీ చేస్తాం



ఖరీఫ్ సీజన్‌లో ఎలుకల బెడద ఎక్కువగా ఉంది. రైతులందరూ సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం చేపట్టాల్సి ఉంటుంది. ఎలుకల నివారణకు బ్రొమోడయోలిన్ మందు పెట్టాలి. మండలానికి 62 కిలోలు మందు వచ్చింది. దీనిపై రైతులకు అవగాహన కల్పించి, గ్రామాల వారీగా మందుతో తయారైన ఎరను పంపిణీ చేస్తాము. ఎలుకల బెడద ఉంటే పంట దిగుబడి తగ్గిపోతుంది.

– ఎ.గౌరీదేవి, ఏవో, సీతానగరం

యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



రామేశ్వరం సమావేశంలో మాట్లాడుతున్న సుసి ఆదిత్యకుమారి

పెదపూడి: యువత అభ్యసిస్తున్న విద్యలో నైపుణ్యాలను పెంపొందించుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని కాకినాడ మైత్రేయి ఉమెన్ ఆర్గనైజేషన్ ఫౌండర్ అధ్యక్షురాలు, వినియోగదారుల కోర్టు మెంబర్ చక్కా సుసి ఆదిత్య కుమారి అన్నారు. రామేశ్వరంలో కాకినాడకు చెందిన బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యూత్ ఎంపవర్‌మెంట్ కార్యక్రమం సర్పంచ్ కొటికలపూడి చినబాబు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుసి ఆదిత్య కుమారి, కాకినాడ శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ జి.శ్యామ్, అడ్వకేట్ సయ్యద్ సలార్, ఎస్సై ఎస్.తులసిరామ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుసి ఆదిత్యకుమారి మాట్లాడుతూ యువత నైతిక విలువలు పెంపొందించుకోవాలన్నారు. యువత ఆత్మ విశ్వాసంతో వారి శక్తి సామర్థ్యాలపై నమ్మకంతో ముందడగు వేసి మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అడ్వకేట్ సయ్యద్ సలార్ మాట్లాడుతూ యువత నిర్దిష్టమైన లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని వాటి సాధనకు శ్రమించాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్, అడ్వకేట్ గునిపే బాలాజి పాల్గొన్నారు.

పరమేశు బయోటెక్‌కు ఉత్తమ పరిశ్రమ పురస్కారం



ఉత్తమ పరిశ్రమ అవార్డును అందుకున్న ఆనంద్‌స్వరూప్

అనపర్తి : ప్రముఖ పారిశ్రామికవేత్త తేతల ఉపేంద్రరెడ్డికి చెందిన దేవరపల్లిలోని పరమేశు బయోటెక్ పరిశ్రమకు ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ ఇండస్ట్రీస్‌ను ఈ ఏడాది ఉత్తమ పరిశ్రమగా ఎంపిక చేశారు. శనివారం విజయవాడలో నిర్వహించిన కార్యక్రమంలో పరిశ్రమ యాజమాన్య ప్రతినిధి ఆనంద స్వరూప్‌కు అవార్డును రాష్ట్ర మంత్రులు భరత్, కొండపల్లి శ్రీనివాసుల చేతుల మీదుగా ప్రదానం చేశారు. రికార్డుస్థాయిలో మూడు లక్షల టన్నుల మొక్క జొన్నను వినియోగించడంతో పాటు రైతులకు సకాలంలో గిట్టుబాటు ధరను చెల్లించామని, పరిశ్రమ పరిసర ప్రాంతాల్లో సేవా కార్యక్రమాల నిర్వహణతోపాటు కార్మికులకు సంక్షేమం, భద్రతకు ప్రాధాన్యతనిచ్చి ఆదర్శ పరిశ్రమగా గుర్తింపు పొందడం వల్లే ఈ పురస్కారానికి ఎంపికై నట్టు ఆనంద్ స్వరూప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద స్వరూప్‌ను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, నల్లమిల్లి శేషారెడ్డి, అనపర్తి అయ్యప్ప దేవస్థానం వ్యవస్థాపక మండలి చైర్మన్ టి.త్రినాథ్‌రెడ్డి, రాష్ట్ర పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి మల్లిడి రామకృష్ణారెడ్డి తదితరులు అభినందించారు.

స్వామిత్వ సర్వేను పూర్తి చేయాలి



పెద్దాడలో స్వామిత్వ సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న ఇన్‌చార్జి ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి

పెదపూడి: గ్రామాల్లో జరుగుతున్న స్వామిత్వ సర్వే ఈనెల 21వ తేదీలోపు పూర్తి చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి అన్నారు. పెద్దాడలో సచివాలయం అధికారులు, సిబ్బంది. సర్వేయర్లు చేస్తున్న స్వామిత్వ సర్వే ప్రక్రియను ఆయన శనివారం పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ ఈ సర్వేను అధికారులు నిబంధనల ప్రకారం చేపట్టాలన్నారు. స్వామిత్వ సర్వేతో గ్రామాల్లోని ప్రజల వ్యక్తిగత ఆస్తుల వివరాలతో పాటు ప్రభుత్వరంగ ఆస్తులకు సరిహద్దులతో సహా భద్రత కలుగుతుందన్నారు. ప్రతి ఇంటితో పాటు రోడ్లు, చెరువులు, ఆలయాలు, అంగన్‌వాడీ, హెల్త్ సెంటర్లు, పంచాయతీ ఆస్తులు వంటివి సర్వే చేస్తున్నారన్నారు. సరైన దస్తావేజులు లేని కారణంగా తమ సొంత ఇళ్లపై బ్యాంకుల్లో ఆర్థిక లావాదేవీలు జరగని వారికి స్వామిత్వ కార్డుల ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఇంటికి కొలతల ప్రకారం పీపీఎం నంబర్లను డ్రోన్ సర్వే ద్వారా ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చిందన్నారు. ఇది కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టిన సర్వే అన్నారు. కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి మన్యం శ్రీనివాసు చౌదరి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పలువురికి జక్కంపూడి పరామర్శ



చక్రద్వారబంధంలో పరామర్శిస్తున్న జక్కంపూడి రాజా

రాజానగరం: నియోజకవర్గంలోని రాజానగరం, కోరుకొండ మండలాల్లో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా పర్యటించారు. ఇటీవల పలువురు మరణించడంతో వారి కుటుంబాల సభ్యులను శనివారం ఆయన పరామర్శించారు. సీతారామపురంలో అడబాల రాణి, పలివెల రాంబాబు, నక్కా వీరబాబు, బంతికోట వీరబాబు, నరేంద్రపురంలో చాట్ల వెంకన్న, ఆనింగి తిరుపయ్య, రాజానగరంలో మాచిరెడ్డి వీరబాబు, సూర్యారావుపేటలో సంగీత సత్యవతి, చక్రద్వారబంధంలో నాగవరపు సూర్యకాంతం, సోడసాని అమ్మాయి, భూపాలపట్నంలో సుంకర గంగారావు, పుణ్యక్షేత్రంలో జయవరపు సూర్యకాంతం కుటుంబ సభ్యులను కలుసుకుని పరామర్శించారు. భూపాలపట్నంలో పార్టీ నాయకుడు తోరాటి సోమరాజు మామయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితోపాటు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న భూపాలపట్నానికి చెందిన గారపాటి సూరిబాబును, తోరాటి త్రిమూర్తులు భార్యను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కోరుకొండ మండలం, గాదరాడలో చీర ఆదివిష్ణును, ఆచంట దుర్గారావును పరామర్శించారు. గాదరాడలో పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు.

సచివాలయ శిలాఫలకం ధ్వంసం



కైకవోలులో సచివాలయం వద్ద శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న రమణ తదితరులు

పెదపూడి: కైకవోలులో గ్రామ సచివాలయం శిలాఫలకం గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం దారుణమని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గుత్తుల రమణ అన్నారు. ఆ గ్రామంలో సచివాలయం వద్ద ధ్వంసం చేసిన శిలాపలాకాన్ని అయన, సర్పంచ్ నూని పట్టాభిరామయ్య చౌదరి, ఉప సర్పంచ్ కొప్పిశెట్టి వీరశంకర్, ఎంపీటీసీ సభ్యుడు టి.రాజుబాబు వైఎస్సార్ సీపీ శ్రేణులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గుత్తుల వెంకటరమణ మాట్లాడుతూ గత వైఎస్సార్ సీపీ హయాంలో సచివాలయం పైభాగం నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తదితరులు చేశారన్నారు. ఆ శిలాఫకాన్ని శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. అనంతరం ఘటనకు కారణమైన దుండగులను పట్టుకుని, కఠినంగా శిక్షించాలని పెదపూడి పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు దాట్ల సింహాద్రిరాజు, మాజీ సాగునీటి సంఘం అధ్యక్షుడు నూని రామచంద్రరావు, రాయుడు సత్యనారాయణ, పార్టీ నియోజకవర్గం ఎస్సీ సెల్ కన్వీనర్ సాంబత్తుల చంటి, ఎంపీటీసీ సభ్యుడు సమ్మంగి దుర్గాప్రసాద్, పాల్గొన్నారు.

ఎర్ర కాలువలో మహిళ మృతదేహం

అనపర్తి : ఎర్రకాలువ పెద్ద వంతెన కింద గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. శనివారం ఎస్సై ఎల్ శ్రీను నాయక్ తెలిపిన వివరాల ప్రకారం మృతదేహం కాలువలో నీటి ఉధృతికి కొట్టుకొచ్చినట్టు తెలిపారు. మృతి చెందిన మహిళకు సుమారు 55 నుంచి 60 సంవత్సరాల వయస్సు ఉంటుందని, ఎత్తు 5.5 అడుగులున్నట్టు తెలిపారు. కనకాంబరం రంగు పూల డిజైన్‌తో గోధుమ రంగు జాకెట్టు, చేతికి ఆకుపచ్చ రంగు గాజులు ఉన్నాయన్నారు. ఆచూకీ తెలిసిన వారు ఫోన్ 9440796590 నంబరులో సంప్రదించాలని ఎస్సై శ్రీను నాయక్ కోరారు.

క్రికెట్ పోటీల్లో విజేత కేకేడీ కింగ్స్ జట్టు

కోరుకొండ: రాజమహేంద్రవరం లూథర్‌గిరిలో ఐదురోజులుగా కొనసాగుతున్న ఫొటోగ్రాఫర్ల క్రికెట్ పోటీల్లో భాగంగా శనివారం నిర్వహించిన ఫైనల్స్‌లో కోరుకొండకు చెందిన (ఫొటోగ్రాఫర్స్) కేకేడీ కింగ్స్ జట్టు విజేతగా నిలిచి ట్రోఫీని కైవశం చేసుకుంది. రాజమహేంద్రవరానికి చెందిన రాయల్ హంటర్స్ జట్టుపై 14 పరుగుల తేడాలో విజయం సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పోటీల్లో రాజమహేంద్రవరం జోన్ పరిధిలోని 8 జట్లు తలపడగా, కేకేడీ కింగ్స్ జట్టు విజేతగా, రాజమహేంద్రవరం రాయల్ హంటర్ జట్టు రన్నర్‌గా నిలిచాయి. పోటీల్లో కేకేడీ కింగ్స్ జట్టుకు చెందిన అఖిల్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా కిషోర్ నిలిచాడు. కెప్టెన్ కట్టా సూరిబాబు జట్టును చాకచక్యంగా నడిపించడంతో క్రీడాకారులంతా ప్రతిభను కనబర్చారు. గోదావరి ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్ల యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేత జట్టు కోరుకొండ టీమ్ కెప్టెన్ కట్టా సూరిబాబు పలువురు క్రీడాకారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

అకాల వర్షం... వీధులు జలమయం



ఇనుగంటివారిపేట ప్రధాన వీధిలో వర్షం నీరు

సీతానగరం: అకాల వర్షంతో పలు గ్రామాల్లోని వీధులు జలమయమయ్యాయి. శనివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షంతో ఇనుగంటివారిపేట, ముగ్గళ్ల తదితర గ్రామాల్లోని ప్రధాన వీధుల్లోకి ముంపు నీరు చేరింది. సిమెంట్ రోడ్డుపై నీరు నిలిచి ఉండటంతో స్థానిక ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డ్రెయినేజీల్లో పూడిక పేరుకుపోవడంతో వీధుల్లో వర్షం నీరు నిలిచి ఉంటోందని స్థానికులు అన్నారు. పంచాయతీ అధికారులు స్పందించి డ్రెయినేజీల్లో పూడికతీత పనులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ముగ్గళ్ల గెద్దం వారి రామాలయం వీధిలో, ఇనుగంటివారిపేట ప్రధాన వీధిలోను వర్షం నిలిచి ఉంటోంది. శ్రీరామ నగరం వద్ద గల రాజుగారి కల్యాణ మండపం ఎదురుగా సీతానగరం – రాజమహేంద్రవరం నాలుగు లైన్ల రోడ్డుపై నీరు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. పలు గ్రామాల్లో ఎస్సీపేటల్లోని వీధుల్లోకి ముంపు నీరు చేరి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

అనపర్తి : జాతీయ పశు వ్యాధి నివారణలో భాగంగా పశువుల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్టు అనపర్తి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వై.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి అక్టోబర్ 15 వరకు నెల రోజుల పాటు నియోజకవర్గంలోని అన్ని పశువైద్యశాలల పరిధిలో ఈ కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పశువులకు టీకాలు వేస్తారని తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో మరణాల సంఖ్య తక్కువ ఉన్నప్పటికీ పాల దిగుబడి సామర్థ్యం తగ్గుతుందని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వం ఉచితంగా అందించే గాలికుంటు వ్యాధి టీకాలను తప్పనిసరిగా పశువులకు వేయించుకోవాలని ఆయన సూచించారు.

ముగిసిన లక్ష్మీనరసింహస్వామి పవిత్రోత్సవాలు



కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో పూర్ణాహుతి ద్రవ్యాలను తీసుకెళ్తున్న ప్రజాప్రతినిధులు

కోరుకొండ: సుప్రసిద్ధమైన, పవిత్రగల లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో పవిత్రోత్సవాలు శనివారంతో ముగిశాయి. దత్తత దేవస్థానమైన అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామిదేవస్థానం అధికారుల ఆధ్వర్యంలో నాలుగురోజులుగా ఈ ఉత్సవాలు నిర్వహించారు. శనివారం లోక కల్యాణార్థం పూర్ణాహుతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తొలిరోజు నుంచి యాగాలు నిర్వహించారు. ఉత్సవాల్లో స్వామివారు దేదీప్యమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త ఎస్వీ రంగరాజభట్టర్, కోరుకొండ సర్పంచ్ కర్రి లక్ష్మీ సరోజ, బీజేపీ రాజానగరం ఇన్‌చార్జి నీరుకొండ వీరన్నచౌదరి పాల్గొన్నారు.

రాజకీయాల్లో యువత ప్రధాన పాత్ర పోషించాలి



డాక్టర్ సూర్యనారాయణరెడ్డికి జ్ఞాపిక అందజేస్తున్న కొప్పవరం నాయకులు

అనపర్తి : వైఎస్సార్ సీపీ అనపర్తి మండల కమిటీ కార్యదర్శిగా కొప్పవరానికి చెందిన కర్రి విజయభాస్కర్‌రెడ్డి (చిన్న) నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డిని కొప్పవరం నాయకులు మర్యాద పూర్వకంగా కలసి జ్ఞాపికను అందచేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో యువత ప్రధాన పాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాడి సూరారెడ్డి, ఉప సర్పంచ్ మల్లిడి వీరరాఘవ రెడ్డి, కొవ్వూరి వెంకటరామారెడ్డి, కొవ్వూరి దుర్గారెడ్డి, కర్రి శ్రీనివాసరెడ్డి, కర్రి విజేతరెడ్డి పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అనపర్తి బ్రాంచ్, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా

స్వాధీనత ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువుకొనే (అనుబంధం 4 ప్రకారం)
(చరాస్తుల మరియు స్థిరాస్తుల కొరకు)

[illegible] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనపర్తి బ్రాంచ్, అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా [illegible] 2002 [illegible] సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 [illegible] సెక్షన్ 13(2) ప్రకారము [illegible] 1వ దరఖాస్తుదారు : శ్రీమతి దువ్వ [illegible], భర్త : శ్రీ దువ్వా చక్రధర్, డి.నెం.4-30, వేలంపేట, కొమర్లపాలెం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533346. మరొక చిరునామా : [illegible] డి.నెం.5-142/3, ఫ్లాట్ నెం.టి-6, [illegible], అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా-533342. 2వ దరఖాస్తుదారు: శ్రీ దువ్వ చక్రధర్, తండ్రి : నాగేశ్వరరావు, డి.నెం. 4-30, వేలంపేట, కొమర్లపాలెం, బిక్కవోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా-533346. మరొక చిరునామా : [illegible] ఫ్లాట్ నెం.టి-6 [illegible], అనపర్తి, తూర్పు గోదావరి జిల్లా-533342. EB-HOME LOAN A/c No.39808858475 & EB-SBI SURAKSHA A/c No.40230897928 [illegible] EB-HOME LOAN A/c No.39808858475 కు రూ.23,70,982-00 [illegible] మరియు EB-SBI SURAKSHA A/c No.40230897928 కు రూ.1,47,662-00 [illegible] మొత్తం కలిపి తేది.08.06.2025 నాటికి రూ.25,18,644-00 [illegible] + తేది.09-06-2025 నుండి ఇతర ఖర్చులు, [illegible] తేది.10.06.2025 న డిమాండ్ నోటీసు జారీచేయబడినది మరియు తేది.09-07-2025న ప్రజాశక్తి మరియు [illegible] ప్రచురించబడినది. [illegible]

[illegible] తేది.09.09.2025 న [illegible]

[illegible] EB-HOME LOAN A/c No.39808858475 కు రూ.23,70,982-00 [illegible] మరియు EB-SBI SURAKSHA A/c No.40230897928 కు రూ.1,47,662-00 [illegible] మొత్తం కలిపి తేది.08.06.2025 నాటికి రూ.25,18,644-00 [illegible] + తేది.09-06-2025 నుండి [illegible] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, [illegible] బ్రాంచ్, [illegible] తూర్పు గోదావరి జిల్లా [illegible]

[illegible] సెక్షన్ 13, సబ్ సెక్షన్ 8 [illegible]

బ్యాంకునకు తనఖా ఉంచిన స్థిరాస్తి వివరములు

[illegible] డాక్యుమెంట్ నెం.3666/2018, తేది.17-11-2018 [illegible] శ్రీ దువ్వ చక్రధర్ [illegible] షెడ్యూలు :

షెడ్యూలు-1 : [illegible] డి.నెం.5-142/3 [illegible] 1215.01 [illegible] 30.37 [illegible] 1/40వ [illegible] 90-03 [illegible] 121-06 [illegible] 121-05 [illegible]

[illegible] 1215.01 [illegible] 30.37 [illegible] 1/40వ [illegible]

షెడ్యూల్- 2: [illegible] 1236 [illegible] ఫ్లాట్ నెం.టి-6 [illegible] ఫ్లాట్ నెం.టి-7, [illegible] ఫ్లాట్ నెం.టి-6, [illegible]

[illegible] 4800 [illegible]

[illegible] 4800 [illegible] 1/40వ [illegible] 120 [illegible]

తేది : 10.09.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : అనపర్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా